# పాఠశాల విద్యాశాఖ

## తెలంగాణ రాష్ట్రం, హైదరాబాదు.

# నూతన విద్యా విధానం

## మండలస్థాయిలో చర్చలకు సంబంధించిన ప్రశ్నలు

సమావేశం తేదీ: .............. మండలం: ........................................ జిల్లా: ....................................

నోడల్ ఆఫీసర్ పేరు: .................................................... హోదా: ...................... మొబైల్ నెం.:.....................

# ఇతివృత్తాలు/ చర్చనీయాంశాలు

I. ఎలిమెంటరీ విద్యలో అభ్యసన ఫలితాలు సాధించే దిశగా హామీ ఇవ్వడం

II. సెకండరీ మరియు సీనియర్ సెకండరీ విద్యను విస్తరించడం

III. వృత్తి విద్యను బలోపేతం చేయడం

IV. పాఠశాల పరీక్షా విధానాలను సంస్కరించడం

V. నిష్ణాతులైన ఉపాధ్యాయుల కోసం ఉపాధ్యాయ విద్యను పునసస్సమీక్షించడం/ శక్తివంతం చేయడం

VI. మహిళలు, ఎస్సీ, ఎస్టీ మరియు అల్ప సంఖ్యాక వర్గాలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ వయోజన విద్య మరియు సార్వత్రిక పాఠశాల వ్యవస్థ ద్వారా గ్రామీణ అక్షరాస్యతను వేగవంతం చేయడం.

VII. పాఠశాల మరియు వయోజన విద్యలో ICT వ్యవస్థలను ప్రోత్సహించడం

VIII. విద్యార్థుల అభ్యసనా ఫలితాలను మెరుగుపరచడం కోసం, పాఠశాల విద్యలో విజ్ఞానశాస్త్రం, గణితం మరియు సాంకేతికత బోధనకై నూతన జ్ఞానం, బోధనాశాస్త్రాలు మరియు పద్ధతులు.

IX. పాఠశాలలో ప్రమాణాలు, పాఠశాల మదింపు మరియు పాఠశాల నిర్వహణా వ్యవస్థలు

IX. సమ్మిళిత విద్యను సాధ్యపరచడం - బాలికల, ఎస్సీల, ఎస్టీల, మైనార్టీల మరియు ప్రత్యేక అవసరాలు గల పిల్లల విద్య

XI. భాషలను వృద్ధిపరచడం

XII. సమగ్ర విద్య - విలువలు, వ్యాయామ విద్య, కళలు-జీవన నైపుణ్యాలు

XIII. పిల్లల ఆరోగ్యానికి ప్రాముఖ్యత

# I. ఎలిమెంటరీ విద్యలో అభ్యసన ఫలితాలకు హామీ ఇవ్వడం

| చర్చనీయాంశాలు | మండల స్థాయిలో అభిప్రాయాలు |
|---|---|
| • పాఠశాల పిల్లలు పఠనంలో, లేఖనంలో, గణితంలో ఎలాంటి మౌలిక సమస్యలను ఎదుర్కొంటున్నారు? | |
| • పాఠశాల పిల్లలకు చదవడం, రాయడం, లెక్కలు చేయడంవంటి కౌశలాలను పెంపొందించడంలో టీచర్లు ఎదుర్కొనే సమస్యలేవి? | |
| • దీనిని పరిష్కరించడానికి ఎలాంటి చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది? | |
| • ప్రాథమికోన్నత పాఠశాలలో విజ్ఞాన శాస్త్రం, గణితం బోధనాస్థాయిలు ఎలా ఉన్నాయి? | |

| చర్చనీయాంశాలు | మండల స్థాయిలో అభిప్రాయాలు |
|---|---|
| • మండలంలోని అన్ని పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు అన్నీ అందాయా?<br>• పాఠ్యపుస్తకాలను టీచర్లు సరిగా ఉపయోగిస్తున్నారా?<br>• ఇందుకోసం ఏం చర్యలు చేపడుతున్నారు? | |
| • 7వ తరగతి బోర్డు పరీలను రద్దు చేయడమనేది మన విద్యార్థుల ప్రగతిపై ఎలాంటి ప్రభావం చూపింది? | |
| • ఆశించిన అభ్యసన ఫలితాల గురించి తల్లిదండ్రులకు ఎలాంటి శిక్షణ నివ్వవచ్చు? | |

| చర్చనీయాంశాలు | మండల స్థాయిలో అభిప్రాయాలు |
|---|---|
| • పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకి పంపడానికి తల్లిదండ్రులను చైతన్యపరచడం ఎలా? | |
| • టీచరు పాఠశాలకు ప్రతిరోజూ క్రమం తప్పక హాజరవుతున్నారా? ఒకవేళ రాకుంటే ఏం చర్యలు చేపట్టాలి? | |
| • మండలంలోని ఎన్ని పాఠశాలల్లో ఎంత శాతం మంది పిల్లలు చదువడం, రాయడం, చతుర్విధ ప్రక్రియలు చేయగలరు? వీటిని చేయలేకపోవడానికి కారణాలు ఏమిటి? వీటికి ఎవరు బాధ్యులు?<br>• వీటిని సాధించేలా చేయడానికి ఏం చర్యలు చేపట్టవచ్చు? | |

| చర్చనీయాంశాలు | మండల స్థాయిలో అభిప్రాయాలు |
|---|---|
| • ఉపాధ్యాయుల బోధనాభ్యసన ప్రక్రియలను ఎవరు పరిశీలిస్తారు?<br>• మండలస్థాయి నుండి ఎన్నిసార్లు మానిటరింగ్ చేస్తారు? ఎవరు చేస్తారు? | |

## II. సెకండరీ సీనియర్ సెకండరీ విద్యను విస్తరించడం. సెకండరీ (10వ తరగతి వరకు) సీనియర్ సెకండరీ (11, 12 తరగతులు)

| చర్చనీయాంశాలు | మండల స్థాయిలో అభిప్రాయాలు |
|---|---|
| • మీ మండలంలో ఎన్ని సెకండరీ, సీనియర్ సెకండరీ పాఠశాలలున్నాయి? | |
| • సెకండరీ, సీనియర్ సెకండరీ (11, 12 తరగతులు) పాఠశాలల్లో వాటికి అవసరమైన లేబరేటరీలు, బాలికలకు మరుగుదొడ్లు వంటి సౌకర్యాలు ఉన్నాయా? | |

| చర్చనీయాంశాలు | మండల స్థాయిలో అభిప్రాయాలు |
|---|---|
| • పాఠశాల్లో సైన్స్ లేబరేటరీ, కంప్యూటర్ లేబరేటరీల పరిస్థితి ఎలా ఉంది? వాటిని మెరుగుపరచడానికి ఏ చర్యలను తీసుకోవాలి? | |
| • పాఠశాలలో తగినంత మంది రెగ్యులర్ టీచర్లు ఉన్నారా లేక కాంట్రాక్ట్ టీచర్లు ఉన్నారా? సైన్స్, లెక్కలు, ఇంగ్లీషు టీచర్ల గురించి తెల్పండి. | |
| • దేశవ్యాప్తంగా ఏ విద్యార్థి కూడా ఎలిమెంటరీ విద్య అనంతరం చదువుకునే అవకాశం కోల్పోకుండా చేయడానికి చేపట్టాల్సిన చర్యలు ఏవి? | |
| • సెకండరీ విద్యలో భౌగోళిక సామాజిక అంతరాల సమస్యలను ఎలా పరిష్కరించాలి? | |

| చర్చనీయాంశాలు | మండల స్థాయిలో అభిప్రాయాలు |
| --- | --- |
| • సెకండరీ, సీనియర్ సెకండరీ పాఠశాలల్లో కంప్యూటర్స్ ఉన్నాయా? వాడతారా? వాటికి చెందిన సవాళ్లు ఏమున్నాయి? | |
| • సెకండరీ, సీనియర్ సెకండరీ పాఠశాలల్లో పాఠ్య విషయాలకు సంబంధించిన టీచర్లు తగినంత మంది ఉన్నారా? అందరు టీచర్లు క్రమం తప్పక పాఠశాలకు వస్తున్నారా? ఒకవేళ రానట్లైతే ఏం చేయాలి? | |
| • పాఠశాలల్లో పాఠ్య ప్రణాళిక / పాఠ్యాంశాల గురించి తల్లిదండ్రులను ఏవిధంగా చైతన్యపరచవచ్చు? | |
| • సెకండరీ, సీనియర్ సెకండరీ స్థాయి పాఠశాలలకు ఆడపిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకి పంపేలాగా తల్లిదండ్రులను చైతన్యపరచడం ఎలా? 1 | |

# III. వృత్తివిద్యను బలోపేతం చేయడం

| చర్చనీయాంశాలు | మండల స్థాయిలో అభిప్రాయాలు |
|---|---|
| • మీ ప్రాంతంలో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలకు, వృత్తి విద్యా కోర్సులకు డిమాండు ఉందా? | |
| • మీ ప్రాంతంలో పాఠశాలల్లో వృత్తి విద్య కోర్సుల నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలకు ఏ రకమైన సౌకర్యాలు ఉన్నాయి? | |
| • మీ ప్రాంతంలో విద్యార్థులకు ఏ రకమైన వృత్తి విద్య కోర్సులు ఉపయోగకరంగా ఉంటాయి? | |

| చర్చనీయాంశాలు | మండల స్థాయిలో అభిప్రాయాలు |
|---|---|
| • మీ ప్రాంతంలో ఉండే శిక్షణ ఇవ్వదగిన దేశీయ కళలు, చేతివృత్తులు, సంప్రదాయ కౌశలాలు ఏవి? | |
| • పిల్లలకు వారికి ఇష్టమైన చేతిపని / పరిశ్రమ / సేవల గురించి, వారు పెంపొందించుకోవలసిన కౌశలాల గురించి తీసుకోవడానికి సహాయపడేలాగా పాఠశాల స్థాయిలో సహాయ సహకారాలు ఉండాలా? ప్రతి విద్యార్థికి ఒక కౌశలం గురించిన ప్రణాళిక పెంపొందించుకోవచ్చా? అయితే, ఏ స్థాయిలో అలా చేయవచ్చు? | |
| • పిల్లలకు సహజ సామర్థ్య పరీక్ష నిర్వహించాలా? | |

# IV. పాఠశాల పరీక్షా విధానాలను సంస్కరించడం

| చర్చనీయాంశాలు | మండల స్థాయిలో అభిప్రాయాలు |
|---|---|
| • నిరంతర సమగ్ర మూల్యాంకనం (CCE) మీకు సమ్మతమేనా? లేకపోతే ఎందువల్ల? దీనికి ప్రత్యామ్నాయంగా ఏం సూచిస్తారు? | |
| • నాన్‌డిటెన్షన్ విధానం పిల్లల అభ్యసన ఫలితాలను మెరుగుపరిచిందా? ఒకవేళ మెరుగుపరచకుంటే కారణాలు ఏమిటి? ఇందుకోసం ఏ ఏ మార్పులను ప్రతిపాదిస్తారు? | |
| • విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి నిరంతర మదింపు (ongoing assessment) ఆధారంగా పరీక్షా విధానాన్ని బలోపేతం చేయడం ఎలాగ? | |

| చర్చనీయాంశాలు | మండల స్థాయిలో అభిప్రాయాలు |
|---|---|
| • మార్కుల స్థానంలో ప్రవేశపెట్టిన గ్రేడింగ్ విధానం పిల్లలపై ఒత్తిడి తగ్గించి మరింత బాగా మదింపు చేయడానికి తోడ్పడిందా? | |
| • మన పరీక్షలు జ్ఞానాన్ని మాత్రమే పరిక్షించడం కాకుండా, ఆజ్ఞానాన్ని పిల్లలు ఎలా అన్వయిస్తున్నారు? సమస్యాపరిష్కారానికి చెందిన ప్రశ్నలు ఉండేలా మారాల్సిన అవసరం ఉందా? | |

## V. నాణ్యమైన ఉపాధ్యాయుల గురించి ఉపాధ్యాయ విద్యను తీర్చిదిద్దడం

| చర్చనీయాంశాలు | మండల స్థాయిలో అభిప్రాయాలు |
|---|---|
| • మండల స్థాయిలో జరుగుతున్న ఉపాధ్యాయుల శిక్షణా కార్యక్రమాలవల్ల ఏమైనా ప్రయోజనాలు చేకూరుతున్నాయా? తరగతి బోధనలో మార్పులు చోటుచేసుకున్నాయా? | |

## VI. వయోజనవిద్య, సార్వత్రిక (ఓపెన్) పాఠశాల వ్యవస్థల ద్వారా స్త్రీలపైన, గ్రామీణ విద్యపైన SC, ST మైనారిటీల విద్యపైన ప్రత్యేక శ్రద్ధవహిస్తూ వేగవంతం చేయడం

| చర్చనీయాంశాలు | మండల స్థాయిలో అభిప్రాయాలు |
|---|---|
| • మండలంలో వయోజనవిద్యాస్థాయి ఎలా ఉంది? నిరక్షరాస్యులకు వ్యావహారిక అక్షరాస్యతను నేర్పడానికి ఏవైనా ప్రయత్నాలు చేశారా? | |
| • వయోజన విద్యా కార్యక్రమాలలో ఎలాంటి మార్పులు అవసరం? | |
| • ప్రాంతంలో 15+ ఏళ్ల వయసున్న ఆడపిల్లలు NIOSలో నమోదు చేసుకున్నారా?<br>• బాలికలు, మహిళలు ప్రతి రోజూ వయోజన విద్యాకేంద్రాలకు హాజరు కావడానికి ఉన్న అడ్డంకులు ఏమిటి? ఎలా అధిగమించాలి? | |

| చర్చనీయాంశాలు | మండల స్థాయిలో అభిప్రాయాలు |
|---|---|
| • స్త్రీలు, SC, ST వర్గాలవారు, అల్పసంఖ్యాకవర్గాలవారు – వీరికి సంబంధించి అక్షరాస్యతా స్థాయిని పెంచడానికి ఏ చర్యలు చేపడుతున్నారు? | |
| • ఈ వర్గాలు వయోజన విద్యాకార్యక్రమాలు, ఓపెన్ స్కూల్ విధానాల ద్వారా లబ్ధిని పొందారా? | |
| • పాఠశాలలకు టీచర్లు, విద్యార్థులూ క్రమం తప్పక హాజరుకావడానికి మండల విద్యా వ్యవస్థ ఏవైనా చర్యలను తీసుకుందా? మండల విద్యాధికారులు పాఠశాలలను తనిఖీ చేస్తున్నారా? పాఠశాలలు మరింత బాగా నిర్వహించబడడానికి తోడ్పడుతున్నారా? | |

| చర్చనీయాంశాలు | మండల స్థాయిలో అభిప్రాయాలు |
|---|---|
| • పాఠశాలల్లో టీచర్లు ఉన్నారా? తగిన బోధనా అభ్యసనాలు తప్పకుండా జరగడానికి ఏమిచేశారు? | |
| • వయోజన విద్యాకార్యక్రమాలు జీవనోపాధికి / ఉద్యోగానికి తోడ్పడేలా రూపొందించబడ్డాయా? | |

## VII. పాఠశాలలోనూ వయోజన విద్యా కార్యక్రమంలోనూ సమాచార సాంకేతిక వ్యవస్థలను అభివృద్ధి పరచడం

| చర్చనీయాంశాలు | మండల స్థాయిలో అభిప్రాయాలు |
|---|---|
| • మీ మండలంలో ఎన్ని ప్రాథమిక, మాధ్యమిక / సెకండరీ పాఠశాలలు సమాచార సాంకేతికతను (ICT) అమలుపరుస్తున్నాయి? | |

| చర్చనీయాంశాలు | మండల స్థాయిలో అభిప్రాయాలు |
|---|---|
| • వాళ్లు ఎదుర్కుంటున్న సమస్యలేవి:- కంప్యూటర్‌కు సంబంధించిన మౌలిక సదుపాయాలు లేకపోవడం, శిక్షణ పొందిన టీచర్లు లేకపోవడం, పరిపాలనా సమస్యలు నిర్వహణకు సంబంధించిన అంశాలు వంటివి ఇంకా ఏమైనా ఉన్నాయా? వీటిని అధిగమించడం ఎలా? | |
| • సమాచార సాంకేతికత (ICT) సహాయంతో బోధన జరిగే పాఠశాలల్లో విద్యార్థులు బాగా చురుకుగా అభ్యసిస్తున్నారా? తరగతి గదిలో ICT వాడకం గురించి విద్యార్థులు ఆసక్తిని చూపుతున్నారా? టీచర్లు కంప్యూటర్ల సహాయంతో బోధించడానికి ఉత్సాహంగా ఉన్నారా? లేక తిరస్కరిస్తున్నారా? పాఠశాలలో బోధన, అభ్యసనలకు ICT వాడకం పట్ల ఉన్న భయాన్నీ లేదా తిరస్కారాన్నీ పోగొట్టడానికి ఏ విధమైన పరిష్కారాలను సూచించవచ్చు? | |

| చర్చనీయాంశాలు | మండల స్థాయిలో అభిప్రాయాలు |
|---|---|
| • ICT ఉపయోగించి వయోజన విద్యను బోధించేచోట్లు, ఈ విద్యను మరింత ప్రోత్సహించడానికి విభిన్న మార్గాలేవి? ICT ని అమలుపరచడంలో ఉన్న సమస్యలేమిటి? దానిని ఎలా అధిగమించవచ్చు? | |
| **VIII. పిల్లల అభ్యసనం మెరుగవడానికి విజ్ఞానశాస్త్రం, గణితం, సాంకేతిక శాస్త్రాలలో రావాల్సిన నూతన జ్ఞానం, బోధనా విధానాలు, ఉపగమాలు** | |
| • మీ పాఠశాలల్లో గణితం, సైన్స్ బోధించే విధానం సరిగా ఉన్నదని భావిస్తున్నారా? వీటిలో పిల్లల స్థాయి ఎలా ఉంది? ప్రయోగశాలలు సామగ్రి వంటివి వినియోగిస్తున్నారా? | |
| **IX. పాఠశాలలో ప్రమాణాలు, పాఠశాల మదింపు, పాఠశాల నిర్వహణా వ్యవస్థలు** | |
| • స్థానిక పాఠశాలలను సవ్యంగా నిర్వహించడంలో పాఠశాల యాజమాన్య సంఘం చురుకుగా ఉందా? | |

| చర్చనీయాంశాలు | మండల స్థాయిలో అభిప్రాయాలు |
|---|---|
| • కఠినమైన పాఠశాల పర్యవేక్షణా విధానాన్ని మళ్లీ నెలకొల్పాలా? ప్రస్తుత పాఠశాల యాజమాన్య పద్ధతిలో ఏ మార్పులను సూచిస్తారు? | |
| • పాఠశాలల ప్రగతిని మెరుగు-పరచడానికి మానిటరింగ్ వ్యవస్థ ఎలా ఉండాలి? | |
| • పాఠశాల పనితీరు గురించి సమాజం యొక్క నియంత్రణ ఎంతవరకూ ఉండవచ్చు? | |

## X. సమ్మిళిత విద్య (Inclusive Education) ను బలోపేతం చేయడం:- SCలు, STలు, మైనారిటీలు, ప్రత్యేక అవసరాలుగల పిల్లల విద్య

| చర్చనీయాంశాలు | మండల స్థాయిలో అభిప్రాయాలు |
|---|---|
| • SC, ST లు, మైనారిటీలు, ప్రత్యేక అవసరాలుగల పిల్లల విద్యాస్థాయిలను పెంచడానికి ఏ చర్యలు తీసుకొంటున్నారు? | |
| • బలహీన వర్గాల పిల్లలు పాఠశాలలో కొనసాగడానికి చేపట్టిన చర్యలు ఏమిటి? మరింత ఎక్కువగా ఇంకా ఏమి చేయడానికి వీలుంది? | |
| • ప్రత్యేక అవసరాలున్న పిల్లలు పాఠశాలలో కొనసాగడానికి చేపట్టిన చర్యలు ఏమిటి? | |

## XI. భాషలను వృద్ధిపరచడం

| చర్చనీయాంశాలు | మండల స్థాయిలో అభిప్రాయాలు |
|---|---|
| • పాఠశాలలో ఒకటి కంటే ఎక్కువ భాషలను బోధించాల్సిన అవసరం ఉందని మీరు భావిస్తున్నారా? అయితే ఆ భాషలు ఏవి? పాఠశాలల్లో పరభాషలను బోధించడం గురించి మీ దృక్పథం ఏమిటి? అలా బోధించడం వలన కలిగే లాభనష్టాలేమిటి? | |
| **XII. సమగ్రవిద్య – నీతిశాస్త్రం, వ్యాయామ విద్య, కళలు, చేతివృత్తులు, జీవన నైపుణ్యాలు** | |
| • పాఠశాలల్లో నీతులను, మంచి విలువలను బోధించాలా? మన సంపన్నమైన సంస్కృతీ – సంప్రదాయాలను గురించి పిల్లలలో స్పందన కలిగించడానికి కళలు, చేతివృత్తులను మన పాఠశాలలు ప్రోత్సహించాలా? పాఠశాలల్లో దీనిని ఎలా అమలుచేయవచ్చు? నిర్వహించడంలో ఉన్న సమస్యలేవి? | |

| చర్చనీయాంశాలు | మండల స్థాయిలో అభిప్రాయాలు |
|---|---|
| • ఆడుకోడానికి మైదానం, ఇతర ఆటల సౌకర్యాలు ఎన్ని పాఠశాలల్లో ఉన్నాయి? పాఠశాలలు ఆటలను ఎలా ప్రోత్సహిస్తాయి? మండలస్థాయిలో ఆటలపోటీల వంటివి ఏర్పాటుచేస్తున్నారా? | |
| **XIII. పిల్లల ఆరోగ్యానికి ప్రాముఖ్యత** | |
| • మధ్యాహ్న భోజన పథకం పిల్లలకు ఉపయోగపడుతుందని మీరు భావిస్తున్నారా? దానిని మరింత మెరుగుపరచడం ఎలా? పిల్లల ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి ఆరోగ్య పరీక్షల వంటి ఏ ఇతర చర్యలను చేపట్టాలి? | |

## ఇతరములు : a) పూర్వ ప్రాథమిక విద్య

| చర్చనీయాంశాలు | మండల స్థాయిలో అభిప్రాయాలు |
|---|---|
| • ప్రభుత్వ పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక విద్య అవసరమా? ఎందుకు?<br>• ఇది ఎవరి అధీనంలో నిర్వహించబడాలి?<br>• ప్రస్తుతమున్న అంగన్‌వాడీ కేంద్రాలను పూర్వ ప్రాథమిక విద్యాకేంద్రాలుగా మార్చవచ్చా? దీనివల్ల కోరుకున్న ప్రయోజనాలు నెరవేరతాయా?<br>• బోధకులుగా ఎవరు ఉండాలి? ఎలా నియామకం చేయాలి? | |

| ఇతరములు : | |
|---|---|
| చర్చనీయాంశాలు | మండల స్థాయిలో అభిప్రాయాలు |
| | |
| | |
| | |

| చర్చనీయాంశాలు | మండల స్థాయిలో అభిప్రాయాలు |
|---|---|
| | |
| | |
| | |

| చర్చనీయాంశాలు | మండల స్థాయిలో అభిప్రాయాలు |
|---|---|
| | |
| | |
| | |